@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

COMPLIMENTARY COPY

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | మంగళవారం, 17 అక్టోబర్ 2023 | సంపుటి: 01 | సంచిక : 24 | పేజీలు: 04

బీఆర్ఎస్ విశ్వాసం

## కోల్పోయింది

- బీజేపీ అధికారంలోకి వస్తే 6 నెలలకో జాబ్ క్యాలెండర్
- తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్




2

అబద్దాలు ఆడటంలో

## ఆరితేరిన బీజేపీ

- 119 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం ఖాయం
- కాంగ్రెస్ చెప్పే మాటలు ప్రజలు ఎలా నమ్ముతారు?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు



2

వీరేశం రాకతో కాంగ్రెస్‌కి

## బలం చేకూరింది

- కేసీఆర్‌లా మాకు పిట్టకథలు చెప్పడం రాదు..
- కేసీఆర్‌కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీని అంటున్నడు
- ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు

2





# కాంగ్రెస్ వస్తే మళ్లీ దళారుల రాజ్యమే

ప్రజలు ఏమాత్రం ఏమరపాటు పడొద్దు

- మళ్లీ అధికారంలోకి వస్తే పాత పథకాలు కొనసాగుతాయి
- కొత్త పథకాలు అమలు చేస్తామని హామీ ఇస్తున్నా
- భువనగిరిలో కాంగ్రెస్ అరాచక శక్తులను పెంచి పోషించింది
- రైతుల భూమి మీద రైతులకే హక్కు ఉండాలనే ధరణి పోర్టల్
- భువనగిరి జిల్లా ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్..

2

కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉందని.. ప్రజలు ఏమాత్రం ఏమరపాటు వహించినా మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెచ్చరించారు. అభివృద్ధి కొనసాగాలంటే.. మళ్లీ తమ ప్రభుత్వమే రావాల్సిన అవసరం ఉందన్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే పాత పథకాలు కొనసాగిస్తూనే.. కొత్త పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాకుంటే భువనగిరి జిల్లా అయి ఉండేది కాదన్నారు. భువనగిరిలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక శక్తులను పెంచి పోషించింది.

# బీఆర్ఎస్.. బేకార్

- బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం
- ధరణితో వేల ఎకరాలు మాయం
- ఢిల్లీకి చేరిన కల్వకుంట్ల కుటుంబం అవినీతి
- జమ్మికుంట సభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్

నేటి ఫోకస్ న్యూస్, కరీంనగర్-అక్టోబర్16:

బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో చేసిన అభివృద్ధి శూన్యమని, తెలంగాణ ప్రజలు రెండుసార్లు సీఎం కేసీఆర్‌కు అధికారం కట్టబెట్టినా ఏమీ చేయలేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ విమర్శించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో సోమవారం బీజేపీ ఎన్నికల బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. 'ధరణి' పోర్టల్ ద్వారా తెలంగాణలో లక్షల ఎకరాలు మాయం చేశారని రాజ్ నాథ్ ఆరోపించారు. అదే మోదీ తీసుకొచ్చిన 'భూ స్వామిత్ర' పథకం ద్వారా ప్రతి ఒక్కరికీ భూ హక్కులు ఇచ్చామని, మిగతా 2లో..




భద్రాచలం మాజీ ఎమ్మెల్యే

## కుంజా సత్యవతి కన్నుమూత

భద్రాచలం, (నేటి ఫోకస్ న్యూస్)-అక్టోబర్16:

భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి కన్నుమూశారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో గుండెపోటుతో ఆమె తుదిశ్వాస విడిచారు. అర్ధరాత్రి ఒంటిగట సమయంలో భద్రాచలంలోని తన నివాసంలో తీవ్రమైన ఛాతీ నొప్పి రావడంతో కుటుంబ మిగతా 2లో..





ఎన్నికల వేళ..

భారీగా బంగారం, వెండి

## పట్టివేత

27.540 కిలోల బంగారం, 15.650 కిలోల వెండి స్వాధీనం

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:

మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా బంగారం, వెండి ఆభరణాలను పోలీసులు పట్టుకున్నారు. సోమవారం మియాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద మిగతా 2లో..



# కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు

- ఇది ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలి
- రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఎక్కడ?
- 9 ఏళ్లలో కేసీఆర్ చేసి చూపించారు
- రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్

నేటి ఫోకస్ న్యూస్, రాజన్న సిరిసిల్ల-అక్టోబర్16:

రాష్ట్రంలో 50 సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని.. సీఎం కేసీఆర్.. 9 ఏళ్లలో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలు రూపొందించి.. బీఆర్ఎస్ దేశానికే దిక్సూచిగా నిలిచిందని కేటీఆర్ వివరించారు. తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా.. ఈ మిగతా 2లో..



# కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యమే



(నేటి ఫోకస్ న్యూస్-యాదాద్రి భువనగిరి-అక్టోబర్16) :

రైతుల భూమి మీద రైతులకే హక్కు ఉండాలని ధరణి పోర్టల్ తెచ్చామని తెలిపారు. ఈ క్రమంలోనే గతంలో రైతుల భూమిపై దశల వారీగా 10 మంది అధికారులకు పెత్తనం ఉండేదన్న సీఎం.. ధరణి తెచ్చి అందరి పెత్తనం తీసేశామని స్పష్టం చేశారు. భూమిపై రైతులకే అధికారం ఇచ్చామని.. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే కౌలు రైతులు, వీఆర్‌వోల బెడద మళ్లీ వస్తుందని చెప్పారు. ధరణి తీసేస్తే.. పెద్ద ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులకు 24 గంటల కరెంట్ వద్దని కాంగ్రెస్ నేతలు అంటున్నారని

కేసీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే.. ధరణి పోయి మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని ఆరోపించారు. మరోవైపు.. భువనగిరిని కూడా ఐటీ హబ్‌గా చేయాలని కేటీఆర్‌కు చెప్పానని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే భువనగిరిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేలాబీఆర్ఎస్ మేనిఫెస్టో రూపొందించామన్న సీఎం.. పాత పథకాలు కొనసాగిస్తూనే కొత్త పథకాలు అమలు చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ వస్తే భూముల ధరలు పడిపోతాయని భయపెట్టారని.. అయితే ఇవాళ తెలంగాణలో భూముల ధరలు ఏ విధంగా పెరిగాయో అందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. మరోవైపు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గురించి చెప్పాల్సిన అవసరం లేదని.. వరుస విజయాలతో ముందుకు వెళ్తున్నారని కేసీఆర్ తెలిపారు. కరవు ప్రాంతమైన భువనగిరిలో నేడు అద్భుతంగా పంటలు పండుతున్నాయన్నారు. జిల్లాకు లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో యాదాద్రి భువనగిరి జిల్లా అని పెట్టుకున్నామని గుర్తు చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం




అరాచక శక్తులను పెంచి పోషించిందని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ఆగం కావొద్దని.. ప్రగతికి, భవిష్యత్తుకు ఏది ముఖ్యమో ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉందని.. ప్రజలు ఏమాత్రం ఏమరపాటు వహించినా మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని హెచ్చరించారు. స్థానిక ఎమ్మెల్యే గురించి చెప్పాల్సిన అవసరం లేదు. వరుస విజయాలతో ముందుకు వెళ్తున్నారు. కరవు ప్రాంతమైన భువనగిరిలో నేడు అద్భుతంగా పంటలు పండుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక శక్తులను పెంచి పోషించింది. ఎన్నికలు వచ్చినప్పుడు ఆగం కావొద్దు. ప్రగతికి, భవిష్యత్తుకు ఏది ముఖ్యమో ఆలోచించి ఓటు వేయాలి. కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉంది. ప్రజలు ఏమాత్రం ఏమరపాటు వహించినా మళ్లీ దళారుల రాజ్యం వస్తుందని సీఎం కేసీఆర్ అన్నారు.

# కేసీఆర్‌ను తిడితే ఓట్లు రావు

(మొదటి పేజీ తరువాయి..)

కార్యాలయాలు నిలుస్తాయని కేటీఆర్ పేర్కొన్నారు. కార్యకర్తల భరోసా కోసం అన్ని జిల్లాల్లో వీటిని నిర్మించుకోవడం జరుగుతుందని.. రాబోయే రోజుల్లో నియోజకవర్గ స్థాయిలోనూ కార్యాలయాలను నిర్మిస్తామని తెలిపారు. 50 ఏళ్లలో కాంగ్రెస్ వాళ్లు చేయని అభివృద్ధిని.. ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాలతో చేసి చూపించారని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మీ, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలను రూపొందించింది సీఎం మాత్రమేనని గుర్తు చేశారు. ఈ పథకాలను హస్తం పార్టీ, బీజేపీలు కాపీ కొడుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్?ను తిడితే ఓట్లు రావని.. ఇది ప్రతిపక్షాలు గుర్తు పెట్టుకోవాలని కేటీఆర్ హితవు పలికారు. రాష్ట్రంలో రెండు సార్లు రుణమాఫీ చేశామని కేటీఆర్ గుర్తు చేశారు. కేసీఆర్ మాటిస్తే చేస్తారని.. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో ఉన్న 93 లక్షల తెల్లకార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి కేసీఆర్ బీమా అందిస్తామన్నారు. ప్రతి రేషన్ కార్డుపై సన్నబియ్యం అందించడంతో పాటు.. ప్రతి ఆడబిడ్డకు రూ.400లకే సిలిండర్ అందజేయనున్నట్లు చెప్పారు. రానున్న ఎన్నికల్లో గ్యాస్ బండకు దండం పెట్టి.. బీజేపీకి డిపాజిట్లు గల్లంతు చేయాలని మహిళలకు కేటీఆర్ సూచించారు. తెలంగాణలో సౌభాగ్య లక్ష్మీ పేరుతో మహిళలకు భరోసా,కేసీఆర్ ఆరోగ్యరక్ష అమలు చేస్తామని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఆత్మగౌరవానికి ప్రతీకని చెప్పారు. రానున్న 45 రోజులు.. మీరు మాకోసం పని చేస్తే.. వచ్చే 5 ఏళు మీకోసం పనిచేస్తామని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ మూడోసారి హ్యాట్రిక్ సీఎం అయ్యేందుకు అందరూ కృషిచేయాలని కేటీఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశవరావు, మంత్రి గంగుల కమలాకర్, తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ అస్తిత్వానికి చిహ్నంగా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలు నిలుస్తాయి. ఈ కార్యాలయం కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా కార్యక్రమాలు చేయాలని జిల్లా పార్టీ నాయకత్వానికి సూచిస్తున్నా. 50 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయని అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్.. 9 ఏళ్లలో చేసి చూపించారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్ వంటి కార్యక్రమాలు రూపొందించి, బీఆర్ఎస్ దేశానికే దిక్సూచిగా నిలిచింది. రానున్న 45 రోజులు.. మీరు మాకోసం పని చేస్తే.. వచ్చే 5 ఏళ్లు మీకోసం పనిచేస్తామని అన్నారు.

## వీరేశం రాకతో కాంగ్రెస్‌కి

# బలం చేకూరింది

- కేసీఆర్ లా మాకు పిట్టకథలు చెప్పలేం
- కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీనీ అంటున్నడు
- ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విమర్శలు

నేటి ఫోకస్ న్యూస్, నల్లగొండ-అక్టోబర్ 16:

నల్లగొండ జిల్లా నార్కట్ పల్లిలోని హెూటల్ వివేరా లో ఎంపీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో 200 మంది బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. వేముల వీరేశం రాకతో కాంగ్రెస్ పార్టీ కి బలం చేకూరిందన్నారు. కేసీఆర్ లాగా మాకు పిట్టకథలు చెప్పి ప్రజలను మాయ చేయరాదని, సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిందన్నారు. కేసీఆర్ కు మస్తి ఎక్కి కాంగ్రెస్ పార్టీ నీ బేకర్ పార్టీ అంటుండని, 45 రోజుల తర్వాత ప్రగతి భవన్ ఖాళీ చేయాలి కేసీఆర్ అంటూ వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. మహిళా ప్రజాప్రతినిధులను ఇబ్బందులకు గురి చేశాడు నకిరేకల్ ఎమ్మెల్యే లింగయ్య అని, ఒక్క ఓటుకు 5 వేలు డబ్బులు ఇస్తారు బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారు ఇచ్చిన డబ్బులు తీసుకోనీ ఓటు మాత్రం కాంగ్రెస్ పార్టీ కే వేయాలని వెంకట్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 70 సీట్లలో గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కోమటిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాబోయే సెకండ్ లిస్ట్ లోనూ బీసీలకు పెద్దపీట వేస్తామని, కేసీఆర్ కంటే 4 సీట్లు ఎక్కువే ఇస్తామన్నారు. టికెట్లు రానోళ్లు నిరాశ చెందవద్దు. అందరి ఉమ్మడి లక్ష్యం తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే. అందుకోసం అందరూ కలసికట్టుగా పని చేయాలి అని పిలుపునిచ్చారు. కష్టపడి జెండాలు మోసిన అందరికీ పదవులు దక్కుతాయన్నారు.

# అబద్ధాలు ఆడటంలో ఆరితేరిన బీజేపీ

- 119 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం ఖాయం
- కాంగ్రెస్ చెప్పే మాటలు ప్రజలు ఎలా నమ్ముతారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

(నేటి ఫోకస్ న్యూస్)-హైదరాబాద్, అక్టోబర్16:

సంపదను సృష్టిస్తూ.. పెంచిన సంపదను పేదలకు పంచడంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. సీఎం కేసీఆర్ పారిశ్రామికవేత్తలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో, పాడిపరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మేనిఫెస్టోను పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చిత్తు కాగితంగా పోల్చడాన్ని తప్పుపట్టారు కవిత. ఎవరి మేనిఫెస్టో.. ఏ పార్టీ చిత్తు కాగితమో.. ప్రజలే ఓట్ల రూపంలో తేలుస్తారన్నారు. అబద్దాలు ఆడటంలో ఆరితేరిన పార్టీ బీజేపీ అని ఆరోపించారు కవిత.. ఆ పార్టీ 119 స్థానాల్లో డిపాజిట్ కోల్పోవడం ఖాయమన్నారుతెలంగాణ ప్రజల కోసం సీఎం కేసీఆర్ మంచి మేనిఫెస్టోను విడుదల చేశారని తెలిపారు. ప్రగతి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణను మరింత ముందుకు తీసుకెళ్లేలా మెనిఫెస్టో ఉందని అన్నారు. సంపదను సృష్టిస్తూ ఆ సృష్టించిన సంపదను పేద ప్రజలకు పంచుతూ దేశంలోనే తెలంగాణను ప్రత్యేక మోడల్ ను సృష్టించామని స్పష్టం చేశారు. మనం సృష్టించిన మోడల్ గురించి దేశ ప్రజలు చర్చించుకుంటున్నారన్నారు. 2014లో రూ. లక్షా 12 వేలుగా ఉన్న తలసరి ఆదాయం ఈనాడు రూ. 3 లక్షల 15 వేలకు చేరిందంటేనే తెలంగాణ ఎంత అభివృద్ధి చెందిందో తెలుస్తుం దన్నారు. సీఎం కేసీఆర్ అందరినీ సమానంగా చూసే వ్యక్తి కాబట్టి పారిశ్రామికవేత్తలకు ఎంత ప్రాధాన్యత ఇస్తారో పాడి పరిశ్రమ దారులకూ అంతే ప్రాధాన్యత ఇస్తారని వివరించారు. భూమి లేని పేదలు, పేద మహిళలను అభివృద్ధి చేసేలా మెనిఫెస్టో ఉందన్నారు. గ్రామీణ



ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేసేలా మెనిఫెస్టో ఉందని తెలిపారు. తమ పార్టీ మెనిఫెస్టోను ప్రజలు ఆమోదిస్తారన్న విశ్వాసం ఉందని ధీమా వ్యక్తం చేశారు.దేశవ్యాప్తంగా కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ప్రశ్నించారు కవిత. రాష్ట్ర విభజన హామీలు అమలు ఏది ? గత పదేళ్లలో తెలంగాణకు బీజేపీ చేసిందేమీ లేదని విమర్శించారు. ఒక్క సీటులో కూడా బీజేపీకి డిపాజిట్ రాదన్న ఆమె.. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం చేసేలా బీఆర్ఎస్ మెనిఫెస్టో రూపొందించామన్నారు. బీఆర్ఎస్ మెనిఫెస్టో పేదల వర్గాల అభ్యున్నతికి బాటలు వేస్తుందన్నారు. మెనిఫెస్టోను చూసి కాంగ్రెస్, బీజేపీ పార్టీల్లో గుబులు మొదలైందని, ఆ పార్టీల మైండ్ బ్లాంక్ అయిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అందుకే ఆ రెండు పార్టీల నేతల అర్థంపర్థం లేకుండా మాట్లాడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలు టిష్యూ పేపర్లని, అబద్దాలు చెప్పడంలో బీజేపీ ఆరితేరిందని విమర్శించారు. ఇటువంటి మెనిఫోస్టోను విపక్షాలు కలలో కూడా ఊహించలేదని, కేసీఆర్ ఇన్ని రకాల హామీలను ప్రకటిస్తారని కాంగ్రెస్ నేతలు భావించలేదన్నారు. అధికారంలో ఉన్న పార్టీ అన్ని లెక్కలు తీసుకొని సహేతుకంగా ప్రకటించిన మెనిఫెస్టోను విపక్షాలు చిత్తు కాగితంతో పోల్చడం ఏంటని ప్రశ్నించారు. ఎటువంటి బాధ్యత, తాడూ బొంగరం లేని కాంగ్రెస్ చెప్పే మాటలు ప్రజలు ఎలా నమ్ముతారన్నారు. కర్నాటకలో హామీలు అమలు చేయలేమని అక్కడి మంత్రలే ప్రకటిస్తున్న ఉదంతాలను గుర్తు చేశారు.అంశాలవారీగా మాట్లాడకుండా అమరవీరుల స్థూపం వద్దకు రండి%ా% ప్రమాణం చేయండని అంటూ సవాలు చేయడం.. రేవంత్ రెడ్డి స్థాయికి తగదన్నారు. అనేక మంది అమరులయ్యారంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని విరుచుకుపడ్డారు. నిజంగా దమ్మూ ధైర్యం ఉంటే రాహుల్ గాంధీని అమరజ్యోతి వద్ద అమరవీరులకు నివాళులర్పించాలని కవిత డిమాండ్ చేశారు. అప్పుడన్నా కాంగ్రెస్ పార్టీ చేసిన పాపాలు ఏమన్న తొలగిపోతాయో చూద్దామని సవాలు విసిరారు. రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు తెలంగాణ స్థితిగతులపై ఎటువంటి అవగాహన లేదని విమర్శించారు. ఏమి తెలియని స్థానిక నేతలు రాసిచ్చే స్క్రిప్ట్ ను చదవడం కాంగ్రెస్ జాతీయ నాయకులు మానుకోవాలని సూచించారు.మరోవైపు బీజేపీపైన సైతం విరుచుకుపడ్డారు ఎమ్మెల్సీ కవిత. రూ. 15 లక్షలు ఒక్కో ఖాతాలో వేస్తామని చెప్పి బీజేపీ దేశ ప్రజలను విస్మరించారన్నారు. ఏటా 2 కోట్లు ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి బీజేపీ మోసం చేసిందని విమర్శించారు. తెలంగాణలో 2 లక్షల 21 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రైవేటు రంగంలో 30 లక్షలకుపైగా ఉద్యోగాలు సృష్టించి యువతకు భరోసా కల్పించామని కవిత వివరించారు. గత పదేళ్ల కాలంలో తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని తెలిపారు. రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హెూదా వంటి హామీలు ఏమయ్యాయో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో బీజేపీ 105 చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని, ఈ ఎన్నికల్లో మొత్తం 119 సీట్లలో డిపాజిట్ కోల్పోతుందని స్పష్టం చేశారు.



# బీఆర్ఎస్ బేకార్..

(మొదటి పేజీ తరువాయి..)

శాటిలైట్ ఆధారంగా హద్దులు నిర్ణయించినట్లు చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబం మాత్రమే లాభ పడిందని, కల్వకుంట్ల కుటుంబ అవినీతి ఢిల్లీ వరకూ చేరిందని విమర్శించారు. బీఆర్ఎస్ సర్కారు ప్రైవేట్ లిమిటెడ్ గా మారిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ ఒక్కరే పోరాడలేదని, బీజేపీ కూడా పోరాడిందని రాజ్ నాథ్ చెప్పారు. వచ్చే ఎన్నికల్లో 'బీఆర్ఎస్ కారు.. బేకారు' అవుతుందని, అధికారం లేకుండా కేసీఆర్ ఉండలేరని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి ప్రజలు హ్యాండ్ ఇవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు. కమలం గుర్తుకు ఓటేస్తే అంతా మంచే జరుగుతుందని అన్నారు. అప్పట్లో కాంగ్రెస్ తప్పనిసరి పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చిందని, అయితే ఆ పార్టీ వైఫల్యంతోనే ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలు నెలకొన్నాయని రాజ్ నాథ్ విమర్శించారు. బీజేపీ ఇచ్చిన 3 ప్రత్యేక రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే బీజేపీని గెలిపించాలని రాజ్ నాథ్ పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ హయాంలో పేదలకు నేరుగా లబ్ధి చేకూరుతుందని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా 4 కోట్ల మంది పేదలకు పీఎం ఆవాస్ యోజన కింద ఇల్లు కట్టించి ఇచ్చినట్లు చెప్పారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత మోదీదేనని అన్నారు. 27 ఏళ్లుగా గుజరాత్ లో బీజేపీ అధికారంలో ఉందని, అభివృద్ధికి రోల్ మోడల్ గా నిలిచినట్లు చెప్పారు. పదేళ్లుగా తెలంగాణలో అభివృద్ధి ఎందుకు జరగలేదో కేసీఆర్ చెప్పాలని ప్రశ్నించారు.?. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని తెలంగాణ ప్రజలను రాజ్ నాథ్ కోరారు. ఈ సభలో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సహా ఇతర నేతలూ పాల్గొన్నారు.

# ఎన్నికల వేళ భారీగా బంగారం, వెండి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి..)

పోలీసులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అక్రమంగా తరలిస్తున్న 27.540 కిలోల బంగారం, 15.650 కిలోల వెండి వస్తువులు పట్టుకున్నారు. పట్టుబడ్డ బంగారం, వెండి ఆభరణాలకు బిల్లులు చూపక పోవడంతో వాటిని పోలీసులు సీజ్ చేశారు. బంగారం, వెండి ఆభరణాలు తీసుకెళ్తున్న ముగ్గురు వ్యక్తులను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో వాహన తనిఖీలు విస్తృతంగా జరుగుతున్నాయి. సరైన ఆధారాల్లేకుండా తరలిస్తున్న నగదు, బంగారంతోపాటు అక్రమంగా నిల్వ చేసిన, తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు ఎక్కడికక్కడ సీజ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా కారు సీటు కింద దాచిపెట్టి తరలిస్తున్న రూ.3.04 కోట్లు నగదును నల్లగొండ జిల్లా పోలీసులు సినీఫక్కీలో పట్టుకున్నారు. ఆదివారం ఉదయం ఐదున్నర గంటల ప్రాంతంలో టోల్‌గేట్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా ఓ కారు తప్పించుకుని అతివేగంగా మిర్యాలగూడ వైపు దూసుకెళ్లింది. ఆ కారును అడ్డుకునేందుకు ఈదలగూడ జంక్షన్ వద్ద యత్నించిన మిర్యాలగూడ పోలీసుల విఫలయ్యారు. అయితే, వాడపల్లి అంత రాష్ట్ర సమీకృత చెక్‌పోస్టు దగ్గర పోలీసులు ఆ కారును పట్టుకున్నారు. అందులో తనిఖీ చేయగా కారు ముందుభాగంలోని సీటు కింద గుట్టుగా దాచిన రూ.3.04కోట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న గుజరాత్‌కు చెందిన విపుల్‌కుమార్, అమర్‌సిన్హాజాను అదుపులోకి తీసుకున్నారు. కాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆదివారం వేర్వేరు చోట్ల మొత్తం రూ.3,14,58,300 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిర్మల్-జగిత్యాల జిల్లాల సరిహద్దు చెక్‌పోస్టు వద్ద చేపట్టిన తనిఖీల్లో ఓ కారులో గుర్తించిన రూ.1.44 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే దస్తురాబాద్ మండలం మున్యాల్ గ్రామంలో బెల్టు షాపులపై దాడి చేసి 15.55 లీటర్ల మద్యాన్ని సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ వద్ద రెండు కార్లలో 53 తులాల బంగారం పట్టుబడింది. చేవెళ్ల మండలం అంతారం స్టేజీ వద్ద తనిఖీల్లో ఓ కారులో తరలిస్తున్న రూ.2లక్షలు పట్టుకున్నారు. ఇక, కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో వాహన తనిఖీల్లో పోలీసులు రూ.2.01 లక్షలు పట్టుకున్నారు. మంచిర్యాల జిల్లాలో రూ.లక్ష, పెద్దపల్లి జిల్లాలో రూ.60 వేల నగదు స్వాధీ నం చేసుకున్నారు. ఇక, హైదరాబాద్, రాయదుర్గం పోలీసులు శనివారం రాత్రి చేపట్టిన తనిఖీల్లో భాగంగా రూ.51లక్షల నగ దు, రూ.లక్ష విలువైన మద్యం సీసాలు సీజ్ చేశారు. నేరేడ్‌మెట్ పోలీసులు శనివారం అర్ధరాత్రి ఓ ద్విచక్రవాహనదారుడి వద్ద రూ.3,40,000 గుర్తించి సీజ్ చేశారు. కాగా, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకు చేపట్టిన తనిఖీల్లో రూ.39.49 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు.

# బీఆర్ఎస్‌కే పూర్తి మద్దతు: ఓవైసీ

నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:

తెలంగాణ ఎన్నికలపై ఎంఐఎం పార్టీ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్‌కు తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. 'పేదల కోసం కేసీఆర్ చాలా పథకాలు తీసుకొచ్చారు. కసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో అద్భుతంగా ఉంది. కేసీఆర్ తెలంగాణకు హ్యాట్రిక్ సీఎం అవుతారు' అని ఒవైసీ అన్నారు. అయితే తెలంగాణతో పాటు రాజస్థాన్ ఎన్నికల్లోనూ పోటీ చేస్తామని ఆ సందర్భంలో ఆయన ప్రకటించారు.

## భద్రాచలం మాజీ ఎమ్మెల్యే కుంజా సత్యవతి

# కన్నుమూత

(మొదటి పేజీ తరువాయి..)

సభ్యులు హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లు సమాచారం. సత్యవతి మృతిపట్ల ఉమ్మడి ఖ మ్మం జిల్లా నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. కుంజా సత్యవతి తన రాజకీయ ప్రస్థానాన్ని సీపీఎంలో మొదలుపెట్టారు. 1991లో భద్రాచలం ఎంపీపీగా ఎన్నికయ్యారు. అయితే వైఎస్ రాజశేఖర్ రెడ్డి చొరవతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2009లో భద్రాచలం ఎమ్మెల్యేగా గెలుపొందారు. వైఎస్ మరణానంతరం వైసీపీలో చేరారు. తరువాత మళ్లీ సొంతగూటికే చేరిన ఆమె.. కొంతకాలంపాటు రాజకీయాలు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం ఆమె బీజేపీలో కొనసాగుతున్నారు. కుంజా సత్యవతి హఠాన్మరణం పట్ల కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆకస్మిక మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. 2009-14లో అసెంబ్లీలో సత్యవతితో కలిసి పనిచేశానన్నారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఎప్పుడూ తపనపడే సత్యవతి.. ఏ చిన్న అవకాశం వచ్చినా ప్రజాసంక్షేమం విషయంలో తన వాణిని బలంగా వినిపించేవారన్నారు.

# నాడు కరువుకు కేరాఫ్

# నేడు కల్పతరువుగా జనగామ

- వివిధ ప్రాజెక్టులతో పచ్చని మాగాణిగా తెలంగాణ
- దేశంలోనే 3వ స్థానంలో జనగామ మున్సిపాలిటీ..

**నేటి ఫోకస్ న్యూస్, జనగామ-అక్టోబర్16:**

ఒకప్పుడు కరువుకు కేరాఫ్‌గా ఉన్న జనగామ ప్రాంతం.. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కొత్త రూపు సంతరించుకున్నది. కేసీఆర్ ప్రభుత్వం గడిచిన తొమ్మిదేండ్లలో చేపట్టిన కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల ద్వారా ప్రతీ పల్లె పచ్చని మాగాణంగా మారింది. తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న ఇతర అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజల జీవన విధానం పూర్తిగా కొత్త పుంతలు తొక్కింది. తెలంగాణ రాక ముందు ఈ ప్రాంత వరప్రదాయినీ దేవాదుల రిజర్వాయర్ పనులు పూర్తికాలేవు. కన్నెబోయినగూడెం, మద్దూరు మండలం లద్నూరు దేవాదుల రిజర్వాయర్ పనులు అసంపూర్తిగా మిగిలాయి. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఆ పనులు పూర్తిచేసి నీళ్లు విడుదల చేశారు. చేర్యాల మండలం తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట, బచ్చన్నపేట మండలాల్లోని చెరువులకు గోదావరి జలాలు విడుదల చేశారు. చేర్యాల నగర పంచాయతీని మున్సిపాలిటీగా మార్చారు. రూ.35 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టారు. రూ.11 కోట్లతో ప్రభుత్వ దవాఖాన నిర్మించారు. పట్టణంలో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్, రూ.కోటితో అంబేద్కర్‌హాల్ నిర్మించారు. మున్సిఫ్ కోర్టును ఏర్పాటు చేశారు. కొమురవెల్లిలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు, చేర్యాల, మద్దూరు, ధూళిమిట్ట, కొమురవెల్లి మండలాల్లో రూ.10 కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీలను నిర్మించారు. చేర్యాల మండలాన్ని విభజించి కొమురవెల్లి మండలంగా, మద్దూరు మండలాన్ని విభజించి ధూళిమిట్ట మండలంగా, నర్మెట మండలాన్ని విభజించి తరిగొప్పుల మండలం ఏర్పాటు ఏర్పాటు చేశారు. తండాలను గ్రామపంచాయతీలుగా మార్చారు. రూ.325 కోట్లతో మల్లన్నసాగర్ నుంచి తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు కొత్తగా కాలువ నిర్మాణం పూర్తిచేశారు. మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లోని తండాలకు రూ.20 కోట్లతో బీటీరోడ్లు, చేర్యాల-నంగునూరు మార్గంలో రూ.3 కోట్లతో రోడ్డు నిర్మాణం పనులు, కొమురవెల్లి మల్లన్న ఆలయం నుంచి రాజీవ్ రహదారి వరకు డబుల్ రోడ్డు విస్తరణ, కొమురవెల్లి నుంచి కొండపోచమ్మ వరకు డబుల్ రోడ్డు నిర్మించారు. జనగామ మండలం చంపక్‌హిల్స్‌లో ఎంసీహెచ్ దవాఖాన, ధర్మకంచలో అంబేద్కర్ స్టేడియం, ఇండోర్ స్టేడియం నిర్మించారు. జనగామ, చేర్యాల వ్యవసాయ మార్కెట్‌లో వర్క్‌షెడ్లు నిర్మించారు. జనగామ మున్సిపాలిటీల రూ.50 కోట్లతో పట్టణ సుందరీకరణ, అభివృద్ధి పనులు, బతుకమ్మకుంట అభివృద్ధి, సుందరీకరణ చేపట్టారు. జనగామ జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ, మున్సిపల్ కొత్త భవనం నిర్మాణం, సమీకృత కలెక్టరేట్ భవనం నిర్మాణం, చౌరస్తా-నెహ్రూపార్కు ప్రధాన రోడ్డు విస్తరణ, జనగామకు జిల్లా కోర్టు ఏర్పాటు, ఏరియా దవాఖాన జిల్లా ప్రధాన వైద్యశాలగా అప్‌గ్రేడ్ చేశారు. అరవై ఏండ్లలో జరగని అభివృద్ధిని జనగామ జిల్లాలో తొమ్మిదిన్నరేండ్లలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారు. రూ.7,500 కోట్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలు జనగామ నియోజకవర్గానికి అందుతున్నాయి. జనగామ నియోజకవర్గంలో 59,678 ఎకరాల భూమి ఉంటే 2014కు ముందు 15 వేల ఎకరాలకు మించి వరి సాగైన దాఖలాలు లేవు. నేడు వందశాతం భూమి సాగులోకి వచ్చింది. దేవాదుల ఎత్తిపోతలతో ఒకనాడు తిండిగింజలకు దిక్కులేని ప్రాంతం నేడు ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్యధిక వరి పండించే ప్రాంతంగా ఖ్యాతి పొందింది. 'ఫాస్ట్ మూవింగ్ సిటీగా' జనగామ మున్సిపాలిటీ దేశంలోనే 3వ స్థానంలో నిలిచి కేంద్ర అవార్డును అందుకున్నది.

## ప్రచారంలో బీఆర్ఎస్ దూకుడు

- మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజల దగ్గర హామీలు

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:**

రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నది. సీఎం కేసీఆర్ బీఆర్ఎస అభ్యర్థులకు బీఫారాలు ఇవ్వడంతో పోటీదారులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలతో ప్రచారాన్ని ప్రారంభించి ఇల్లిల్లూ తిరుగుతూ..చేసిన అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధిని చేస్తామంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం గట్టుకాడిపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక పూజలు.నిర్వహించారు. పార్టీ బీఫామ్ అందుకున్న అనంతరం సెంటిమెంట్‌లో భాగంగా ఇక్కడ పూజలు నిర్వహించి పార్టీ కార్యక్రమాలను ప్రారంభించారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం చెరువుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి అనంత పద్మనాభ స్వామి వారిని ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలంపల్లి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.



## పాలకుర్తిలో కాంగ్రెస్ ఖాళీ

- ఎర్రబెల్లి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లోకి భారీ చేరికలు

**నేటి ఫోకస్ న్యూస్, జనగామ-అక్టోబర్16:**

జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతున్నది. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా తొర్రూరు మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజేష్, గణేష్, మురళి, సతీష్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది, పాలకుర్తికి చెందిన కాషాబోయిన సాయి ముదిరాజ్ అధ్వర్యంలో జీడి రామకృష్ణ తదితరులు 10 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు, నర్సింగాపురం తండాకు చెందిన 30 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావుకు రోజు రోజుకు మద్దతు పెరుగుతుంది. సోమవారం తొర్రూరు మండలం, వెలికట్టె గ్రామ ప్రజా ప్రతినిధులు జెడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, పార్టీ అధ్యక్షుడు దేవేందర్ రావు, సర్పంచ్ రాములు, బి. రవి, మాజీ సర్పంచులు దామోదర్ రావు, శ్రీనివాస్, నారాయణ, గ్రామ ప్రజలు తదితరులు మంత్రి ఎర్రబెల్లిని కలిసి పూర్తి మద్దతు తెలిపారు. మంత్రి ఎర్రబెల్లి గెలుపుకోసం కృషి చేస్తామని తెలిపారు.



## సీఎం ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి

- మాతృమూర్తి పెంటపర్తి రత్నమ్మకు హరీశ్‌రావు నివాళి

**నేటి ఫోకస్ న్యూస్, మెదక్-అక్టోబర్16:**

సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి పెంటపర్తి రత్నమ్మ పార్థీవ దేహానికి వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు నివాళులు అర్పించారు. రత్నమ్మ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న మంత్రి జిల్లాలోని రామాయంపేట మండలం ప్రగతి ధర్మారంలోని రాజశేఖర్‌రెడ్డి స్వగృహానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బీజేపీతో కేసీఆర్ లోపాయికారి ఒప్పందం

**నేటి ఫోకస్ న్యూస్, హైదారాబాద్-అక్టోబర్16:**

బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకోమని తనకు సీఎం కేసీఆర్ చెప్పారంటూ కాంగ్రెస్ పార్టీ నేత జూపల్లి కృష్ణారావు సంచలనానికి తెరదీశారు. నేడు ఆయన ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ కేసీఆర్ తనపై చేసిన కామెంట్స్‌పై స్పందించారు. తనది అహంకారం కాదని.. ఆత్మగౌరవమన్నారు. తనను బీజేపీ వాళ్ళతో లోపాయికారీ ఒప్పందం చేసుకొమ్మని కేసీఆర్ చెప్పారన్నారు. కేసీఆర్ చెప్పినట్టు వినలేదు కాబట్టే తనకు అహంకారం అని అంటున్నాడన్నారు. కేసీఆర్‌కి బీజేపీతో ఎప్పటి నుంచో లోపాయికారీ ఒప్పందం ఉందన్నారు. తన ప్రభావం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉంటుంది కాబట్టే తనను కేసీఆర్ టార్గెట్ చేస్తున్నారన్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత కాంగ్రెస్ గ్రాఫ్ పెరుగుతోందన్నారు. డిసెంబర్ 3న మూడు రంగుల జెండా ఎగురుతుందని జూపల్లి తెలిపారు.

## బీఆర్ఎస్ మేనిఫెస్టోతో వార్ వన్‌సైడ్

- ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి

**నేటి ఫోకస్ న్యూస్, లండన్-అక్టోబర్16:**




బీఆర్ఎస్ మేనిఫెస్టో దేశ సంక్షేమానికే దిక్సూచి. బీఆర్ఎస్ మేనిఫెస్టో తో వార్ వన్ సైడ్ అయిందని ఎన్నారై బీఆర్ఎస్ యూకే అధ్యక్షుడు అశోక్ గౌడ్ దూసరి ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టో తెలంగాణ ప్రజలందరికి ఒక భరోసా, ఒక అండ అని తెలిపారు. ఉద్యమ నాయకులే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావ డం తెలంగాణ ప్రజల అదృష్టమని, తెలంగాణ ప్రజలకి ఏంకావాలో కేసీఆర్‌కు తెలు సన్నారు. 2014, 2018 ఎలక్షన్స్ మేనిఫెస్టోలో ప్రవేశ పెట్టిన అంశాలే కాకుండా తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి ఎన్నో కొత్త పథకాలు బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిందని గుర్తుచేసారు. బీఆర్ఎస్ పార్టీకి ఎలక్షన్స్ కన్నా తెలంగాణ ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమని పేర్కొన్నారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎన్నారై బీఆర్ఎస్ యూకే రాష్ట్ర మంతటా ప్రత్యేక ప్రచారం నిర్వహిస్తుందని తెలియజేశారు. కేసీఆర్‌ను సీట్లతో గెలిపించుకుంటామని ధీమా వక్తం చేసారు. ఇప్పటికే ఎన్నారై బీఆర్ఎస్ యూకే సోషల్ మీడియా ద్వారా ఎన్నికల ప్రచారం చేస్తుందని, రానున్న రోజుల్లో క్షేత్రస్థా యిలో ఉధృతంగా ప్రచారం నిర్వహిస్తుందని అశోక్ తెలిపారు.

## బీఆర్ఎస్‌కి మరో షాక్

- నిజామాబాద్ అర్బన్ నాయకురాలు ఆకుల లలిత రాజీనామా

**నేటి ఫోకస్ న్యూస్, నిజామాబాద్-అక్టోబర్16:**

ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ మహిళా అభివృద్ధి సంస్థ ఛైర్‌పర్సన్ ఆకుల లలిత రాజీనామా చేశారు. నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశిస్తున్న ఆకుల లలిత.. త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉంది. 2008లో జరిగిన ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన ఆకుల లలిత.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున ఆర్మూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆకుల లలిత 2015లో జరిగిన తెలంగాణ శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రె స్ పార్టీ తరపున ఎమ్మెల్యే కోటా నుండి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. అనంతరం బీఆర్ ఎస్ పార్టీలో చేరరు. ఆకుల లలిత 17 డిసెంబర్ 2021న తెలంగాణ ఉమెన్స్ ఫైనా న్స్ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్‌గా నియమితురాలై, 24 డిసెంబర్ 2021న ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం నిజామాబాద్ అర్బన్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలిసింది.

# గాంధీ భవన్‌కు తాకిన అసమ్మతి సెగలు

- తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకీ పలు నియోజకవర్గాల్లో నిరసన
- టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు పార్టీకి రాజీనామా

**నేటి ఫోకస్‌న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:**

అసెంబ్లీ అభ్యర్థుల తొలి జాబితా ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకీ పలు నియోజకవర్గాల్లో నిరసన ఎదురైంది. టికెట్ ఆశించి భంగపడిన కొందరు నేతలు పార్టీకి రాజీనామా చేసి, పీసీసీ అధ్యక్షుడిపై ఆరోపణలు చేయగా..మరికొందరు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు. కాంగ్రెస్ తొలి జాబితా ఆ పార్టీలో అగ్గి రాజేసింది. వివిధ సామాజికవర్గాల్లో అసమ్మతి సెగలు ఎగిసిపడ్డాయి. గాంధీ భవన్‌లో మేడ్చల్ నియోజకవర్గ నేతలు ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ బచావ్ అంటూ హరివర్ధన్ రెడ్డి అనుచరులు నినాదాలు చేశారు. మేడ్చల్ సర్వేల రిపోర్ట్ బయట పెట్టాలని డిమాండ్ చేశారు. హరివర్దన్ రెడ్డి మేడ్చల్ నియోజకవర్గం నుంచి టికెట్ ఆశిస్తున్నారు. సర్వేల ఆధారంగా టికెట్ కేటాయించాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్ ను అమలు చేయాలని కార్యకర్తలు కోరారు. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికే ప్రకటించిన తొలి జాబితాలో మేడ్చల్ టికెట్‌ను తోటకూర వజ్రేష్ యాదవ్‌కు కేటాయించారు. మరోవైపు.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కారణంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా నష్టపోతోందని టీపీసీసీ కార్యదర్శి డాక్టర్ కురువ విజయ్ కుమార్ ఆరోపించారు. గన్ పార్క్ అమరవీరుల స్థూపం వద్ద ఆయన తన అనుచరులతో కలిసి ఆందోళనకు దిగారు. తెలంగాణ ఉద్యకారులకు టికెట్లు ఇవ్వకుండా వివక్ష చూపుతున్నారని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి అక్రమాలపై ఈడీ , ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మొదటి లిస్ట్‌ను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఇక ఉప్పల్‌లో రాగిడి లక్ష్మారెడ్డి.. పార్టీకి రాజీనామా చేశారు..టీపీసీసీ చీఫ్ నియంతలా వ్యవహరిస్తున్నారని..సెల్యూట్ కొట్టేవారికి టికెట్లు ఇస్తున్నారన్నారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తే మొండిచెయ్యి చూపించారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాను చేసిన తప్పేంటో ఉప్పల్ చౌరస్తాలో నిరూపిస్తారా అంటూ సవాల్ చేశారు రాగిడి లక్ష్మారెడ్డి. మరోవైపు కొల్లాపూర్ టిక్కెట్‌ను కాంగ్రెస్ పార్టీ జూపల్లి కృష్ణారావుకు కేటాయించింది. దీంతో చింతలపల్లి జగదీశ్వర్ రావు ఆఫీస్‌లోని పార్టీ ఫ్లెక్సీలను అనుచరులు చించేశారు. అయితే ఇలా టికెట్లు ప్రకటించారో లేదో కాంగ్రెస్ పార్టీలో అలజడి మొదలైంది.ఇక పొత్తులో భాగంగా %జూ×%కి కొత్తగూడెం ఇవ్వొద్దని.. కాంగ్రెస్ పార్టీనే పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆందోళన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ గెలిచే టిక్కెట్లను పొత్తులో భాగంగా %జూ×%కి గానీ, %జూ×వీ% కి గానీ ఇవ్వొద్దని నేతలు డిమాండ్ చేస్తున్నారు. సగం కంటే తక్కువ స్థానాలకే అభ్యర్థులను ప్రకటిస్తేనే ఈ స్థాయిలో రచ్చ జరిగితే ఇక మొత్తం స్థానాలకు అభ్యర్థుల జాబి తా విడుదలైతే పరిస్థితి ఇంకెలా ఉండేదోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపీల పాత్ర కీలకం

- కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:**

తెలంగాణ బిల్లు సమయంలో కాంగ్రెస్ ఎంపీల పాత్ర అత్యంత కీలకమైందన్నారు కాంగ్రెస్ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుయాష్కీ. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడు తూ.. మా రాజకీయ భవిష్యత్ గురించి మేము ఆలోచించలేదు.. రాష్ట్రం ఏర్పడితే చా లు అనుకున్నామన్నారు. కానీ ప్రవళిక లాంటి వారు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే మాకు భాధేస్తుందన్నారు మధు యాష్కీ. సూసైడ్ నోట్ లో ప్రేమ వ్యవహారం లేదని, కేటీఆర్ విర్రవీగి మాట్లాడుతున్నారన్నారు.

## ప్రతిపక్షాలకు దిక్కుతోచడం లేదు

బీఆర్ఎస్ మేనిఫెస్టోపై ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఆర్మూర్-అక్టోబరు16:**

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టోతో ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ అయ్యిందని, ఇంతటి ప్రజాహితమైన ఎన్నికల మేనిఫెస్టో ఏ రాజకీయ పార్టీ ఇప్పటి వరకు ప్రకటించలేదని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. కెసిఆర్ అంటే నమ్మకం అని అన్నారు. అదే రేపటి హ్యాట్రిక్ విజయానికి నాంది కాగలదన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండవర్గాలకు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ మేనిఫెస్టోను రూపొందించారని ఆయన చెప్పారు. ప్రజా ఆమోదయోగ్యమైన మేనిఫెస్టో ప్రకటించిన కేసీఆర్‌కు అభినందనలు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఈ మేనిఫెస్టో ఉందన్నారు. రైతు బంధు రూ.16వేలు, తెల్లరేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి బీమా, ప్రతి కుటుంబానికి రూ.5లక్షల బీమా సౌకర్యం కల్పించడం ప్రజల పట్ల కేసీఆర్‌కు ఉన్న ప్రేమను స్పష్టం చేస్తుందన్నారు. తెలంగాణ అన్నపూర్ణ పథకం ద్వారా ప్రతి రేషన్‌కార్డు దారునికి సన్నబియ్యం పంపిణీ, రూ.5వేల ఆసరా పెన్షన్, రూ.6 వేల వికలాంగుల పెన్షన్, సౌభాగ్య లక్ష్మి ద్వారా ప్రతి మహిళకు రూ.3వేలు ప్రకటించడం విప్లవాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అర్హులైన వారికి కేవలం రూ.400లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం కూడా ప్రజలు హర్షించదగ్గ విషయమన్నారు.

## కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే పార్టీలో చేరికలు

బీఆర్ఎస్ మేనిఫెస్టో అంతా కాపీమయం: షబ్బీర్ అలీ

**నేటి ఫోకస్ న్యూస్, కామారెడ్డి-అక్టోబరు16:**

కాంగ్రెస్‌పై విశ్వాసంతోనే పలువురు నాయకులు పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాపీ కొట్టి సీఎం కేసీఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించారని, మరోమారు ప్రజలను మోసం చేయబోతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించగానే కేసీఆర్ తమ అభ్యర్థులకు బీఫారాలు ఇచ్చారు. 115 మంది అభ్యర్థులను ప్రకటించిన కేసీఆర్ 51 మందికే బీఫారాలు ఎందుకిచ్చారు. కాంగ్రెస్ 6 గ్యారెంటీలు చూడగానే సీఎం కేసీఆర్‌కు చలిజ్వరం వచ్చింది. ఇతర పార్టీల మేనిఫోస్టోలను కాపీ కొట్టేందుకే ఆయనకు సమయం సరిపోతోందని ఎద్దేవా చేశారు కేసీఆర్ నిరంతరం మద్యం, మైనింగ్, ల్యాండ్ మాఫియా ద్వారా ఎలా సంపాదించాలనే ఆలోచనలు చేస్తుంటారు. కాంగ్రెస్ ప్రకటించిన హామీలనే కేసీఆర్ ఒక్కో వెయ్యి పెంచుతూ కాపీ కొట్టారన్నారు.గ్రెస్ ప్రకటించిన హామీలు అసాధ్యం అని చెప్పిన కేసీఆర్ ఇప్పుడు మేనిఫెస్టోలో ఎలా పెట్టారు? ఒకప్పుడు కేసీఆర్ అడుగుల్లో ఇతర పార్టీలు నడుస్తాయని అనేవారు. ఆలోచనలు క్షీణించిన కేసీఆర్ ఇప్పుడు కాంగ్రెస్‌ను అనుసరిస్తున్నారు. కాంగ్రెస్‌ను విమర్శించే అర్హతను బిఆర్ఎస్ నేతలు కోల్పోయారు.

# బీఆర్ఎస్ విశ్వాసం కోల్పోయింది

- బీజేపీ అధికారంలోకి వస్తే 6 నెలలకో జాబ్ క్యాలెండర్
- తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్
- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**నేటి ఫోకస్ న్యూస్, హైదరాబాద్-అక్టోబర్16:**

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల విశ్వాసం కోల్పోయిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. దళితబంధు, బీసీ బంధు పేర్లు చెప్పి.. అన్నీ బంద్ చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపు కోసం కేసీఆర్ డబ్బు, మద్యాన్ని నమ్ముకున్నారని ధ్వజమెత్తారు. ఈ క్రమంలోనే అందరి కోసం ఆలోచించే పార్టీ బీజేపీ అని.. అధికారంలోకి వస్తే ప్రతి 6 నెలలకు ఓ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఈటల వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని రాజ్ నాథ్‌సింగ్, సుష్మా స్వరాజ్‌లు ఆనాడు కోరారని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణకు అనుకూలంగా 2007లోనే బీజేపీ తీర్మానం చేసిందని తెలిపారు. తెలంగాణ కోసం పార్లమెంటులో గర్జించిన వ్యక్తి సుష్మా స్వరాజ్ అని కొనియాడారు. ఈ క్రమంలోనే 2014లో తెలంగాణ బిల్లును పాస్ చేయించిన ఘనత తమ పార్టీదే అని ఈటల స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో కలిసి పాల్గొన్న ఈటల ఈ మేరకు మాట్లాడారు. ఈ సందర్భంగా కమలాపురం ఓటర్లు తనను 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని ఈటల రాజేందర్ గుర్తు చేసుకున్నారు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని తనను ఎమ్మెల్యేగా గెలిపించారని తెలిపారు. పైసలు, దావత్‌లు లేకుండానే అనేకసార్లు ఎన్నికల్లో గెలిచానన్న ఆయన.. తాను మంత్రిగా ఉన్నప్పుడు హుజూరాబాద్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేశానని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే హాస్టల్‌లో విద్యార్థుల కష్టాలు తాను అనుభవించానన్నారు. అవన్నీ తనకు తెలుసని.. అందుకే తాను మంత్రి అయ్యాక హాస్టళ్లకు సన్నబియ్యం ఇచ్చానని ఈటల గుర్తు చేశారు. వైద్య శాఖ మంత్రిని అయ్యాక ఆస్పత్రుల్లో వసతులు పెంచానని చెప్పారు. నేను వారికి మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదు..: హైదరాబాద్‌లో మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తే కేసీఆర్‌కు నచ్చలేదని ఈటల అన్నారు. సమ్మె చేసిన 1,700 మందిని ఉద్యోగాల నుంచి కేసీఆర్ తొలగించారని.. ఉద్యమాల గడ్డగా పేరున్న ఇందిరా పార్కులో ధర్నాలు నిషేధించారని ధ్వజమెత్తారు. వీఆర్ఏలకు తాను మద్దతివ్వడం కేసీఆర్‌కు నచ్చలేదన్న ఈటల.. హుజూరాబాద్‌లో తనను ఓడించేందుకు కేసీఆర్ అనేక కుట్రలు చేశారని ఆరోపించారు. ప్రజల గుండెల్లో స్థానం ఉన్న వ్యక్తిని ఎవరైనా ఓడించగలరా అని ఈటల వ్యాఖ్యానించారు. 2021లో హుజూరాబాద్ ప్రజలు గెలిచారని పేర్కొన్నారు. 6 నెలలకో జాబ్ క్యాలెండర్..: ఎన్నికలొస్తేనే కేసీఆర్‌కు ప్రజలు గుర్తొస్తారని ఈటల విమర్శించారు. దళితబంధు, బీసీ బంధు పేర్లు చెప్పి అన్నీ బంద్ చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ విశ్వాసం కోల్పోయిందని తెలిపారు.

## బాసరను దర్శించుకున్న జస్టిస్ ఎన్వీ రమణ

**నేటి ఫోకస్ న్యూస్, బాసర-అక్టోబర్16:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మ వారిని సుప్రీం కోర్టు మాజీ సిజెఐ జస్టిస్ ఎన్వీ రమణ సోమవారం దర్శించుకున్నారు. తన మనవరాలు నిత్యశ్రీకి అక్షరాభ్యాసం చేశారు. ఆలయానికి విచ్చేసిన జస్టిస్‌కు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి దేవికి కుంకుమార్చన, మహాహారతితోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తన మనవరాలు నిత్యశ్రీకి అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ ఈవో విజయరామారావు, ఛైర్మన్ శరత్ సన్మానించి తీర్థప్రసాదాలను అందజేశారు.



నేటి ఫోకస్ న్యూస్



# సైంధవ్ ఎప్పటికీ గుర్తుండిపోతుంది..



వెంకటేష్ నటించిన 'సైంధవ్' టీజర్ ఈరోజు విడుదలైంది. దీనికి శైలేష్ కొలను దర్శకుడు, వెంకట్ బోయినపల్లి నిర్మాత. ఇది వెంకటేష్‌కి 75వ సినిమా. అందుకనే ఈ సినిమా ఒక ప్రతిష్టా త్మకంగా నిర్మించారు అని అర్థం అవు తోంది. ఇందులో వెంకటేష్‌తో పాటు, శ్రద్ధా శ్రీనాథ్, ఆర్య, నవాజుద్దీన్ సిద్ధిఖీ, రుహానీ శర్మ కీలకపాత్ర లో నటిస్తున్నారు. ఈరోజు విడుదలైన టీజర్ చాలా ఆసక్తికరంగా వుంది. ఈ టీజర్‌లో ఈ సినిమా కథని కొంత వరకు చెప్పగలిగారు అని తెలుస్తోంది. నవాజుద్దీన్ సిద్ధిఖీ మాదక ద్రవ్యాలు సరఫరా చేయడమే కాకుండా, చిన్న పిల్లలకి శిక్షణ ఇచ్చి వాళ్ళని సంఘ వ్యతిరేక శక్తులుగా కూడా తయారు చేస్తూ ఉంటాడు. అలా చేస్తున్న ఈ ముఠా ని అడ్డుకునేందుకు వెంకటేష్ రంగంలోకి దిగుతాడు అని అర్థం అవుతోంది. అంతే కాకుండా ఈ సిని మా నేపథ్యం చిన్న పిల్లలతో కూడి ఉండ టం, వెంకటేష్ కుమార్తె కూడా ఉండటం, ఇందులో భావోద్వేగాలకు కూడా చాలా ప్రాముఖ్యం ఇచ్చిన ట్టుగా తెలుస్తోంది. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ లో వెంకటేష్ మాట్లాడుతూ చాలా కాలం తరువాత తను ఒక సినిమాతో వస్తున్నాను అని, ఇది ఒక మంచి సినిమా అని చెప్పాడు. దర్శకుడు శైలేష్ కథ చెప్పగానే, ఇది కొంచెం వైవిధ్యం తో ఉండటం వలన, వెంటనే ఒకే చెప్పేసాను అని చెప్పారు వెంకటేష్. తన సినిమాలు 'చంటి', 'కలిసుందాం రా', 'లక్ష్మి' అవన్నీ సంక్రాంతి పండగకి విడుదలై పెద్ద విజయం సాధించాయని, ఇప్పుడు మళ్ళీ 'సైంధవ్' తో సంక్రాంతికి వస్తున్నాను అని చెప్పారు. అలాగే తన మొదటి సినిమా నుండి ఇప్పుడు 75వ సినిమా వరకు ఆదరిస్తున్న తన అభిమానులకు కృతజ్ఞతలు చెప్పారు.

# పెళ్లి తర్వాత సోనమ్ కపూర్ కాస్త స్లో..



పెళ్లి తర్వాత హీరోయిన్గా కాస్త స్లో అయ్యారు బాలీవుడ్ బ్యూటీ సోనమ్ కపూర్ ఐదేళ్ల గ్యాప్ తర్వాత ఆమె 'బ్లైండ్' అనే సినిమాలో నటించింది. ఆ చిత్రం ఈ ఏడాది జూలైలో విడుదలైంది. అప్పుడప్పుడు తనపై విమర్శలు వస్తుంటాయి. వాటిపై ధీటుగా స్పందిస్తుంటారు సోనమ్. తాజాగా ఆమె ఓ యూట్యూబర్‌కు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశం గా మారింది. తన కుటుంబం గురించి హాస్యాస్పదమైన వ్యాఖ్యలు చేసినందుకు ఓ యూట్యూబర్‌కు ఆమె నోటీసులు పంపారు. సోనమ్ కపూర్ ఆమె భర్త ఆనంద్ అహూజా కాస్ట్యూమ్స్ బ్రాండ్ల గురించి రాగిణి అనే యూట్యూబర్ ఓ వీడియో చేశారు. అందులో ఆ దంపతుల గురించి ఆమె కామెడీగా మాట్లాడారు. ఇది సోనమ్ దాకా చేరడంతో వెంటనే సదరు యూట్యూబర్‌కు లీగల్ నోటీసులు పంపారు. ఈ మొత్తం విషయంపై యూట్యూబర్ వివరణ ఇచ్చింది. "నా వీడియో కింద ఎప్పుడూ ఒక నోట్ ఉంటుంది. 'నేను చేస్తున్న వీడియోలు ఎవరినీ ఉద్దేశించినవి కావు. నాకు ఎవరిపై ద్వేషం ఉండదు. ఇది కేవలం వినోదం కోసం మాత్రమే' అని ఆ నోట్లో ఉంటుంది" అని రాగిణి అన్నారు. సోనమ్ పంపిన లీగల్ నోటీసును కూడా ఆమె తన ఇన్‌స్టాలో పోస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై నెటిజన్లు సోనమ్ కపూర్‌ను ట్రోల్ చేస్తున్నారు. 'కేవలం 7 వేల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్న యూట్యూబర్ వినోదం కోసం వీడియో చేసి ఇలా చేస్తారా ఎంటర్‌టైనమెంట్ రంగంలో ఇలాంటివి కామన. దీనిని సీరియస్‌గా తీసుకోవడం కరెక్ట్ కాదు' అంటూ విమర్శిస్తున్నారు. మరో నెటిజన 'పెద్ద షోల్లో ఎలాంటి కామెంట్స్ చేసినా నవ్వుతారు. ఇలాంటి వాళ్లకు మాత్రం నోటీసులు పంపుతారా' అని ప్రశ్నిస్తున్నారు. ఈ ఇష్యూ తర్వాత రాగిణి ఛానల్ ఉన్న 7 వేల మంది సబ్ స్క్రిప్షన్ ఒక్కసారిగా 37 వేలకు పెరిగింది.



# నాకు సెలక్షన్ రాదు

## నా డ్రెస్సులు కూడా నమ్రతే షాపింగ్ చేస్తుంది

మహేష్ బాబు, అతని భార్య నమ్రత ఇద్దరూ ఎప్పుడైనా ఒకేసారి మీడియా ముందుకు రావటం మొదటి సారిగా ఈరోజు జరిగింది. జూబిలీ హిల్స్ లోని తమ స్నేహితుల డిజైనర్ షాప్ ఓపెన్ చెయ్యడానికి ఇద్దరూ కలిసి రావటం ఇదే మొదటి సారి. ఆ విషయం స్వయంగా మహేష్ బాబు చెప్పారు. నేను ఈరోజు మహేష్ ని కూడా రమ్మని చెప్పి అతన్ని కూడా ఇలా ఈ ఫంక్షన్ కి ఈరోజు తీసుకు వచ్చాను అని చెప్పారు నమ్రత. ఈ సంర్భంగా మాట్లాడుతూ నమ్రత కి ఎప్పుడైనా మీరు ఏమైనా బట్టలు కొన్నారా అంటే, మహేష్ బాబు ఏమని సమాధానం ఇస్తారో అందరూ ఆతృతగా ఎదురు చూస్తుంటే, అతను షాకింగ్ సమాధానం ఇచ్చారు. "లేదు, నేను ఎప్పుడూ కొనలేదు. ఎందుకంటే నాకు అంతగా సెలక్షన్ రాదు. ఇంకా చెప్పాలంటే, నా బట్టలు కూడా నమ్రత నే షాపింగ్ చేస్తుంది. నేను చెయ్యను అన్నీ తనే చూస్తుంది," అని చెప్పారు మహేష్ బాబు. అయితే ఇదేమి తన బ్రాండింగ్ లో పార్టు కాదని, కేవలం స్నేహితుల కోసం ఈ షాపు ఓపెనింగ్ కి వచ్చామని చెప్పారు. ఇక సినిమా విషయం చెప్పాలంటే మహేష్ బాబు 'గుంటూరు కారం' షూటింగ్ లో బిజీగా వున్నారు. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా సంక్రాంతికి విడుదలవుతుంది. ఇందులో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథానాయకులు, ప్రకాష్ రాజ, రమ్య కృష్ణ, రావు రమేష్, మురళి శర్మ, బ్రహ్మాజీ మున్నగు వారు నటిస్తున్నారు.

# అందానికే అసూయపుట్టేలా మృణాల్ సోయగం



ఇప్పుడు కుర్రకారు జపం చేస్తున్న పేరేదైనా ఉందా? అంటే ఒక్క క్షణం ఆలోచించకుండా చెప్పే పేరు మృణాల్‌ఠాకూర్. ఈ మరాఠీ ముద్దుగుమ్మ లవ్ సోనియా సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది. 2022లో సీతారామం చిత్రంలో సీతామహాలక్ష్మి (ప్రిన్సెస్ నూర్ జహాన్) పాత్రకు ప్రాణం పోసి.. తెలుగులో కూడా కోట్లాది మంది అభిమానులను సంపాదించుకుంది. ట్రెండీ డ్రెస్‌లోనైనా, చీరకట్టులోనైనా మృణాల్ ఠాకూర్ సోయగానికి ఫిదా అవ్వాల్సిందే. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యూటీ తాజాగా బ్లాక్ ఔట్‌ఫిట్‌లో అదరగొట్టేసింది. మృణాళ్ తారక దిగొస్తుందా..? అన్నట్టుగా క్యారవాన్ నుంచి బ్లాక్ కాస్ట్యూమ్స్‌లో నడుచుకుంటూ వస్తున్న విజువల్స్ ఇప్పుడు నెటిజన్లను కట్టిపడేస్తున్నాయి. మృణాళ్ ఠాకూర్ ప్రస్తుతం కామెడీ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న హిందీ మూవీ. పరేశ్ రావల్, అభిమన్యు దస్సానీ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీ అక్టోబర్ 17న గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా ఇలా దర్శనమిచ్చింది మృణాళ్ ఠాకూర్.